క్లుప్తంగా

సమష్టిగా పనిచేయాలి



చిట్యాల : బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భూపాలపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకట రమణారెడ్డి గెలుపు కోసం సమష్టిగా పనిచేయాలని జెడ్పీటీసీ గొర్రె సాగర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బుధవారం మండలంలోని చైన్‌పాక గ్రామంలో ఇంటింటా ప్రచారం చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరాయన్నారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసేలా కృషిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ మార్శెల్ల దేవేందర్, బీఆర్ఎస్ మండల, గ్రామ శాఖ నాయకులు పాల్గొన్నారు.

టేకుమట్లలో..

టేకుమట్ల : రాష్ట్ర అభివృద్ధి ముఖ్యమంత్రి కేసీఆర్‌తోనే సాధ్యమని ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, జెడ్పీటీసీ పులి తిరుపతిరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని పలు గ్రామాల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు, బీఆర్ఎస్ ఎన్నికల మేనిఫెస్టోతో ప్రచారం నిర్వహించారు. భూపాలపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తూ ప్రజా సేవే లక్ష్యంగా ముందుకెళ్తున్న ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి కారు గుర్తుకే ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

పత్తి పంట క్షేత్ర సందర్శన



టేకుమట్ల : మండలంలోని అంకుషాపూర్‌లో బొల్లు సరోత్తంరెడ్డి సాగు చేస్తున్న పత్తి పంటను బుధవారం కంపెనీ ప్రతినిధులు, రైతులు క్షేత్ర సందర్శన చేశారు. కార్యక్రమంలో రైతులు, తదితరులు పాల్గొన్నారు.

అమరుల ఆశయ సాధనకు ఉద్యమిద్దాం

నెహ్రూసెంటర్/బయ్యారం: భూమి, భుక్తి, దేశ విముక్తి కోసం అసువులు బాసిన అమరవీరుల ఆశయ సాధన కోసం ఉద్యమిద్దామని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర సహాయ కార్యదర్శి సాధినేని వెంకటేశ్వరరావు అన్నారు. అమరవీరుల సంస్మరణ సభల్లో భాగంగా జిల్లా కేంద్రంలోని శ్రీరంగదాసు, మాధవన్న స్మారక స్థూపాల వద్ద న్యూడెమోక్రసీ జెండాలను బుధవారం ఎగురవేశారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు మండల వెంకన్న, జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య, డివిజన్ కార్యదర్శి హలావత్ లింగన్న, ఎస్‌కె బాబన్న, గుజ్జు దేవేందర్, సామ పాపయ్య ఉన్నారు.

దేశంలో ప్రజలపై సాగుతున్న దోపిడీ వ్యవస్థలను కూల్చినప్పుడే అమరులకు నిజమైన నివాళి అని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా జిల్లా కార్యదర్శి పాయం చంద్రన్న అన్నారు. కార్యక్రమంలో పూనెం ప్రభాకర్, జగ్గన్న, వీరన్న, సూర్యం పాల్గొన్నారు.

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు

● ఏసీపీ కిషోర్‌కుమార్



ఆత్మకూరు : అసెంబ్లీ ఎన్నికల్లో రాజకీయ పార్టీల నాయకులు నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని ఏసీపీ కిషోర్‌కుమార్ హెచ్చరించారు. బుధవారం ఆత్మకూరు పోలీస్‌స్టేషన్‌లో మండలానికి చెందిన పలు రాజకీయ పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ గ్రామాల్లో ఓటర్లను ప్రలోభాలకు గురి చేస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. ఎన్నికల నిర్వహణకు నాయకులు సహకరించాలని, ఎలాంటి గొడవలకు పాల్పడకుండా ఉండాలని కోరారు. సమస్యలు ఉన్న పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఓటర్లు తమకు నచ్చిన అభ్యర్థికి స్వేచ్ఛగా ఓటు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఐ రవిరాజు, ఎస్సైలు ప్రసాద్, రాజేశ్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు లేతాకుల సంజీవరెడ్డి, బీజేపీ మండల అధ్యక్షుడు ఇర్సడ్ల సదానందం, పలు పార్టీల నాయకులు పాల్గొన్నారు.

యువత వ్యసనాలకు దూరంగా ఉండాలి

శాయంపేట : మండలంలోని యువకులు, విద్యార్థులు వ్యసనాలకు దూరంగా ఉండాలని ఎస్సై దేవేందర్ అన్నారు. మండల కేంద్రంలోని మహాత్మాజ్యోతిరావు పూలే బాలుర గురుకుల పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. సైబర్ క్రైమ్, రోడ్డు ప్రమాదాలు, డయల్ 100పై అవగాహన కల్పించారు. బాల కార్మికులు, బాల్య వివాహాలతో వచ్చే సమస్యలు, సీసీ కెమెరాల ఉపయోగంపై వివరించారు. గంజాయి, డ్రగ్స్, మత్తు పదార్థలతో జరిగే అనర్థాలపై అవగాహన కల్పించారు.

మంత్రి అవుతా.. హామీ నెరవేరుస్తా

● ఎమ్మెల్యే సీతక్క



ములుగు: మాట్లాడుతున్న ఎమ్మెల్యే సీతక్క

ములుగు : కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే పార్టీ అధినాయకురాలు సోనియాగాంధీ ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేస్తామని ములుగు ఎమ్మెల్యే సీతక్క అన్నారు. మండలంలోని పత్తిపల్లి, పాట్లాపూర్ గ్రామాల్లో బుధవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా సీతక్క మాట్లాడారు. దొరల పాలనకు చరమగీతం పాడాలని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. మంత్రిని అయ్యాక.. ఇచ్చిన హామీలు నెరవేర్చుతానని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో వందల కోట్ల రూపాయలను కల్వకుంట్ల కుటుంబం దోచుకుందని, మేడిగడ్డ ప్రాజెక్టు కుంగిపోవడం అందుకు నిదర్శనమన్నారు. ములుగు నియోజక వర్గానికి గోదావరి జలాలను తీసుకువస్తానని హామీ ఇచ్చారు. ప్రతిపక్ష ఎమ్మెల్యేగా ఉన్నందుకే నియోజకవర్గానికి రావాల్సిన రూ.పది కోట్ల నిధులను ప్రభుత్వం నిలిపేసిందన్నారు. ఈ విషయంలో ఇటీవలే కోర్టులో కేసు వేశానని వివరించారు. పాట్లాపూర్, పత్తిపల్లి గ్రామాల్లో అవసరమైన సీసీరోడ్లు మంజూరయ్యేలా చూస్తానని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ తీసుకు వచ్చే డబ్బుల సంచులను చూసి మోసపోవద్దని సూచించారు. అనంతరం జిల్లా కేంద్రంలో ఆయా గ్రామాల నుంచి పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు.కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు బానోత్ రవిచందర్, మండల అధ్యక్షుడు ఎండి చాంద్‌పాషా, జిల్లా నాయకులు మునినపల్లి కుమార్‌గౌడ్, మామిడిశెట్టి కోటి, జక్కుల రేవంత్ యాదవ్, వంశీ, హర్ష, రఘు, భాస్కర్ తదితరులు ఉన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

పార్టీ బలోపేతానికి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని ములుగు ఎమ్మెల్యే అభ్యర్థి సీతక్క పిలుపునిచ్చారు. ఈ మేరకు మల్లంపల్లి మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పైడాకుల అశోక్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్‌గౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బానోత్ రవిచందర్, కార్యకర్తలతో కలిసి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా 200 మంది ఇతర పార్టీల కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరగా వారిక కండువా కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో పార్టీ ముఖ్య కార్యకర్తలు, మల్లంపల్లి మండల నాయకులు తదితరులు ఉన్నారు.

మండల సాధన సమితి నాయకుల చేరిక



ములుగు రూరల్: కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న సీతక్క

ములుగు రూరల్ : మల్లంపల్లి మండల సాధన సమితి నాయకులు బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ మేరకు ఎమ్మెల్యే సీతక్క వారిని పార్టీలోకి సాదరంగా ఆహ్వానించి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం నీళ్లు, నిధులు, నియమకాల పేరుతో సాధించుకున్నామన్నారు. కానీ తెలంగాణలో నిరుద్యోగులకు అన్యాయం జరిగిందని తెలిపారు. ఉద్యోగాలు లేక నిరుద్యోగులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని, రాష్ట్రంలో సీఎం కేసీఆర్ నియంతపాలన కొనసాగించారని అన్నారు. పేపర్ లీకేజీలు, అవినీతి అక్రమాలను ప్రోత్సహించారని అన్నారు. సాధన సమితి నాయకులు మండలం కోసం ప్రాణత్యాగాలకు పాల్పడిన పట్టించుకోని కేసీఆర్ ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు మండలం ప్రకటించారన్నారు. ఈ సందర్భంగా మండల సాధన సమితి అధ్యక్షుడు గోల్కొండ రాజు మాట్లాడుతూ.. ములుగు నియోజకవర్గంలో సీతక్కను గెలిపించుకునేందుకు అహర్నిశలు కష్టపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు చాంద్‌పాషా, వంగ రవియాదవ్, భిక్షపతి, రాజేందర్, రవిచందర్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

మండలంలోని పాట్లాపూర్ గ్రామానికి చెందిన జంగంరెడ్డి రామంజిరెడ్డి, పత్తిపల్లి గ్రామానికి చెందిన సకినాల రాజన్న ఇటీవల మృతిచెందారు. కాగా బాధిత కుటుంబ సభ్యులను ములుగు ఎమ్మెల్యే సీతక్క బుధవారం పరామర్శించి, ఓదార్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాధిత కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఆమె వెంట జిల్లా, మండల ప్రజాప్రతినిధులు, నాయకులు ఉన్నారు.

సంక్షేమ పాలనే బీఆర్ఎస్ ధ్యేయం



ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



బీఆర్ఎస్‌లో చేరిన వారితో శ్రీనివాస్‌రెడ్డి

ఏటూరునాగారం : అందరికి సంక్షేమ ఫలాలు అందించడమే బీఆర్ఎస్ లక్ష్యమని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహారావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని బొడ్రాయి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రచారాన్ని ప్రారంభించారు. ప్రధాన రోడ్డు, 5, 6వ వార్డులలో ములుగు బీఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను వేడుకున్నారు. కేసీఆర్ చేస్తున్న పథకాలు, అభివృద్ధి పనులను వివరిస్తూ ముందుకు సాగారు. కార్యక్రమంలో సర్పంచ్ ఈసం రామ్మూర్తి, ఖలీల్, మెర్గు వెంకటేష్ పాల్గొన్నారు.అలాగే భవన నిర్మాణ కార్మికులు బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారావు ఆధ్వర్యంలో బుధవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ మేరకు ఆయన వారికి కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎంపీపీ అంతటి విజయ, జెడ్పీ కోఆప్షన్ సభ్యురాలు వలియాబీ, మండల అధ్యక్షుడు సునీల్‌కుమార్, నాయకులు ప్రదీప్‌రావు, రఘు, వలిబాబు, ఖాజా, అశోక్, మహేష్, చిన్ని తదితరులు పాల్గొన్నారు.

సొంతగూటికి బీఆర్ఎస్ నాయకులు

వెంకటాపురం(ఎం) : మూడు రోజుల క్రితం హైదరాబాద్‌లో రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎంపీపీ బుర్ర రజిత సమ్మయ్య, బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు కూరెళ్ల రామాచారి బుధవారం ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో తిరిగి బీఆర్ఎస్‌లో చేరారు. మూడు రోజుల్లోనే బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరి, తిరిగి బీఆర్ఎస్‌లో చేరడంతో స్థానిక ప్రజలు ఆసక్తికరంగా చర్చించుకుంటున్నారు. గతంలో ఎప్పుడు లేనివిధంగా మండలంలో రసవత్తర రాజకీయం నెలకొందనిపేర్కొంటున్నారు.

ప్రచార రథం ప్రారంభం

వాజేడు : మండలంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు బుధవారం ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. భద్రాచలం నియోజక వర్గం అభ్యర్థి తెల్లం వెంకట్రావు తరపున మండలంలో ప్రచారం నిర్వహిస్తున్నారు. ప్రత్యేకంగా ముస్తాబు చేసిన వాహనంలో ప్రచారం కొనసాగుతుంది.

అధికారంలోకి వస్తే 'ఆరు గ్యారంటీలు'



ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఎస్ఎస్ తాడ్వాయి : కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బొల్లు దేవేందర్, పీఏసీఎస్ మాజీ చైర్మన్ పాక సాంబయ్య అన్నారు. మండల కేంద్రంలోని ఎస్టీ కాలనీలో బుధవారం కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ పథకాలపై విస్తృత ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ మేనిఫెస్టోలో ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ నాయకులు మోసపూరిత వాగ్దానాలను ప్రజలు నమ్మి మోసపోవద్దన్నారు. గతంలో సీఎం కేసీఆర్ ఇచ్చిన దళితులకు మూడెకరాల భూమి, డబుల్ బెడ్రూం, నిరుద్యోగ భృతి, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాల హామీలను అమలు చేయకుండా మళ్లీ అధికారంలోకి రావాలని పథకాల పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. ఎమ్మెల్యే సీతక్క ఏజెన్సీ జిల్లా ప్రాంతంలో ప్రజలకు నిత్యం చెడోదు వాదోడుగా ప్రతి ఇంటి ఆడబిడ్డగా అండగా ఉంటూ కష్టసుఖాల్లో పాలు పంచుకుంటుందని, మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించి అసెంబ్లీకి పంపాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆరెం లచ్చుపటేల్, సర్పంచ్ ఈర్ప సునిల్, కిసాన్ సెల్ జిల్లా, మండల అధ్యక్షుడు భూషణబోయిన రవికుమార్, పీఏసీఎస్ డైరెక్టర్ సిద్దిరెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు పాక రాజేందర్, సాదు చక్రపాణి, బంగారు రమేష్, మోకాళ్ల వెంకటేష్, బాలాజి, గంట సాయిరెడ్డి, శ్రీను, రేగ సతీష్, ఉదయ్, తాటి మహేష్, సాయిరాం, రమాకాంత్, బంగారు సురేష్, పాండవుల సాయి, అజయ్, లక్ష్మయ్య, మధు, జగన్, తదితరులు పాల్గొన్నారు.

కరువు భత్యం విడుదల చేయాలి



మాట్లాడుతున్న ఎస్టీయూ నాయకులు

వాజేడు : రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధ్యాయులకు రావాల్సిన కరువు భత్యం బకాయిలను వెంటనే విడుదల చేయాలని సీఎస్‌ను ఎస్టీయూ(స్టేట్ టీచర్స్ యూనియన్) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మధుసూదన్, సతీష్ కుమార్ కోరారు. బుధవారం వారు మండల పరిధిలోని ధర్మవరం, వాజేడు, నాగారం, చీకుపల్లి, కేజీబీవీ విద్యాలయంలో సంఘ సభ్యత్వాల కోసం సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న పలు సమస్యలు తక్షణమే పరిష్కరించాలన్నారు. జీఓ317ను రద్దు చేసి వారి సొంత జిల్లాలకు బదిలీ చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న ప్రతీ బిల్లును మంజూరు చేసి విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి సోలం కృష్ణయ్య, గోవర్ధన్, నాగేశ్వరరావు, రామారావు ఉన్నారు.

14 వరకు ఫీజు చెల్లించాలి

వాజేడు : ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల ఫీజును నవంబర్ 14 వరకు చెల్లించాలని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ విజయకుమార్ తెలిపారు. 75 శాతం హాజరు కలిగిన విద్యార్థులు మాత్రమే సంబంధిత ఉపన్యాసకులకు ఫీజును చెల్లించాలన్నారు. నవంబర్ 10వ తేదీలోగా ఉపకార వేతనాలకు అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

రాజ్యాధికారమే లక్ష్యం



కొప్పుల సరిత, ములుగు, అభ్యర్థి

ఏటూరునాగారం : తెలంగాణ ప్రజాసేన ములుగు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఏటూరునాగారం గ్రామానికి చెందిన కొప్పుల సరిత అలియాస్ రాజక్కను ప్రకటించిన్నట్లు తెలంగాణ ప్రజా సేన వ్యవస్థాపకుడు బొమ్మకంటి రమేష్ వర్మ తెలిపారు. అప్పటి పీపుల్స్‌వార్‌లో కమాండర్‌గా పనిచేసిన సరిత ప్రజాయుద్ధంతో అడుగుపెట్టింది. కొప్పుల సరితకు తెలంగాణ ప్రజా సేన పూర్తి మద్దతు తెలుపుతుందని రాజక్కను గెలిపించుకోవడానికి ప్రజాసేన కార్యకర్తలు కృషి చేయాలన్నారు. తెలంగాణ ప్రజాసేన బహుజన రాజ్యాధికారం లక్ష్యంగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ ఎన్నికల్లో బహుజనుల బలం నిరూపించుకునేందుకు రాష్ట్రంలో 20స్థానాల్లో పోటీ చేస్తుందన్నారు.

'యుద్ధభేరి'ని విజయవంతం చేయండి



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న కొమురయ్య, తదితరులు

చిట్యాల : ఈ నెల 5న హైదరాబాద్‌లో జరిగే మాదిగల యుద్ధభేరి మహాసభను విజయవంతం చేయాలని జాతీయ కార్యదర్శి రేణుకుంట్ల కొమురయ్య మాదిగ కోరారు. ఈ సందర్భంగా బుధవారం మండల అధ్యక్షుడు అల్లకొండ కుమార్ ఆధ్వర్యంలో మాదిగల యుద్ధభేరి కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొమురయ్య హాజరై మాట్లాడు తూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మాదిగ, మాదిగ ఉప కులాల ఓట్లతో గద్దెనెక్కి మరోసారి మోసం చేయాలని చూస్తున్నాయని అన్నారు. హైదరాబాద్‌లో జరిగే మహాసభకు మాదిగలంతా హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా నాయకులు శాస్త్రుల తిరుపతి, ఎలుకటి రాజయ్య, గుర్రపు రాజేందర్, సాంబయ్య, అరెపల్లి సారయ్య, మొగిలి, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

విశ్వరూప మహాసభ పోస్టర్ ఆవిష్కరణ



భూపాలపల్లి రూరల్: పోస్టర్లు ఆవిష్కరిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు



మహదేవపూర్‌లో..

మహదేవపూర్ : ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో నిర్వహించనున్న విశ్వరూప మహాసభ పోస్టర్‌ను బుధవారం మండల కేంద్రంలో ఆవిష్కరించారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ మాట్లాడుతూ.. హైదరాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో ఈనెల 11వ తేదీన మాదిగల విశ్వరూప మహాసభ నిర్వహించడం జరుగుతుందన్నారు. మండలంలోని ఎమ్మార్పీఎస్ శ్రేణులు మాదిగ ఉపకులాలు తరలిరావాలని మంద కృష్ణ ఆదేశాల మేరకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అధికార ప్రతినిధి మంథని రవితేజ, ఎంఎస్పీ కన్వీనర్ దుర్గయ్య, నాయకులు నల్లబుగ్గ ధర్మయ్య, తారాచందు, వేమునూరి జక్కయ్య, చేకుర్తి శ్రీనివాస్, మోతె సమ్మయ్య, భిక్షపతి పాల్గొన్నారు.

మహాసభను జయప్రదం చేయాలి

భూపాలపల్లి రూరల్ : ఈనెల 11న హైదరాబాద్‌లో జరిగే విశ్వరూప మహాసభ విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జ్ కందికట్ల విజయ్ మాదిగ పిలుపునిచ్చారు. బుధవారం జిల్లా కేంద్రంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు దోర్నాల రాజేందర్ మాదిగ ఆధ్వర్యంలో సభకు సంబంధించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు.ఈసందర్భంగా విజయ్ మాట్లాడుతూ.. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ గత 29 సంవత్సరాలుగా ఏబీసీడీల వర్గీకరణ కోసం నిరంతరం పోరాటం చేస్తూనే ఉన్నారన్నారు.బీజేపీ అధికారంలోకి వస్తే 100 రోజుల్లో ఎస్సీ వర్గీకరణ చేస్తామని తమ మేనిఫెస్టోలో రూపొందించిందని, అధికారంలోకి వచ్చి తొమ్మిదిన్నర సంవత్సరాలు గడుస్తున్న ఎస్సీ వర్గీకరణ పై జాప్యం చేస్తూనే వస్తుందన్నారు.వర్గీకరణ కోసం నిర్వహించే మాదిగల విశ్వరూప మహాసభకు జిల్లాలోని ప్రతి మాదిగ తరలి రావాలనికోరారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ భూపాలపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జ్ గాజుల భిక్షపతిమాదిగ, నాయకులు అంతడుపుల సురేష్, మంద తిరుపతి, దోర్నాల భారత్, మంద కిరణ్, భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం

మొగుళ్లపల్లి : పేదల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అధిక మెజార్టీతో గెలిపించాలని భూపాలపల్లి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర సత్యనారాయణరావు అన్నారు. బుధవారం మండలంలోని పిడిసిల్లలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో ఎంతో మంది యువకులు ప్రాణత్యాగాలు చేసుకుంటే సోనియాగాంధీ కనికరించి ప్రత్యేక రాష్ట్రం ఇస్తే కేసీఆర్ అధికారం చేపట్టినప్పటి నుంచి రాష్ట్రాన్ని అప్పుల్లోకి నెట్టారన్నారు. రాష్ట్రంలో కుటుంబ పాలన సాగించిన బీఆర్ఎస్‌ను తరిమికొట్టడానికి ప్రజలంతా ఏకమై నాయకులకు ఓటుతో తగిన గుణపాఠం చెప్పాలన్నారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టిన ప్రతి విషయాన్ని అమలు చేస్తుందన్నారు. అనంతరం పిడిసిల్ల, మొట్లపల్లి, గుండ్లకర్తి, ఎల్లారెడ్డిపల్లి గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు గండ్ర సత్యనారాయణరావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో మాజీ పీఏసీఎస్ చైర్మన్ పోలునేని లింగారవు, మండల పార్టీ అధ్యక్షుడు కుమారస్వామి, నాయకులు, వివిధ గ్రామాల అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కేసు నమోదు

శాయంపేట : అనారోగ్యం బారిన పడిన తండ్రికి చికిత్స నిమిత్తం ఖర్చు చేసిన డబ్బులు ఇవ్వాలని గొడవ చేస్తూ అన్నా, తమ్ముడిపై కర్రతో దాడి చేశాడు. ఈ సంఘటన మండలంలోని పత్తిపాకలో బుధవారం చోటుచేసుకుంది. ఎస్సై దేవేందర్ తెలిపిన వివరాలు ప్రకారం. పల్లెబోయిన సారయ్య అనారోగ్యం బారిన పడగా హనుమకొండలోని ఆస్పత్రిలో చికిత్స అందించగా రూ. 30వేలు ఖర్చు వచ్చింది. రెండో కుమారుడు సుధాకర్ రూ. 5వేల ఇచ్చాడు. సుధాకర్ డబ్బులు ఖర్చు అయ్యాయని దుర్భాషలాడుతుండగా రవి మందలించాడు. దీంతో సుధాకర్ కర్రతో రవి, శ్రీనుపై దాడి చేశాడు. రవి ఫిర్యాదు మేరకు సుధాకర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై దేవేందర్ తెలిపారు.

చర్య తీసుకోవాలి



వినతిపత్రం ఇస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మల్హర్ : ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిని హత్య చేసేందుకు కత్తితో దాడిచేయించిన కాంగ్రెస్ పార్టీ హింస రాజకీయాలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ.. మండలంలోని తాడిచర్ల తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీనివాస్‌కు బుధవారం బీఆర్ఎస్ నాయకులు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభాకర్‌రెడ్డి దాడి అంతా డ్రామా అని చూపించడానికి కాంగ్రెస్ పార్టీ మొదట ప్రయత్నించి విఫలమైందని తర్వాత దాడి చేసిన వ్యక్తి తమ వాడు కాదని చెప్పడానికి ఫేక్ ప్రచారాలకు దిగిందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కుంభం రాఘవరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ మల్క ప్రకాష్‌రావు, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు గోనె శ్రీనివాసరావు, మండల నాయకులు వాల యాదగిరిరావు, బత్తుల తిరుపతి, మండల ఎస్సీసెల్ అధ్యక్షుడు బూడిద సదానందం, మండల యూత్ ప్రధాన కార్యదర్శి నారమల్ల నవీన్, మల్లేష్, బాలయ్య, సదానందం పాల్గొన్నారు.

కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దించాలి

● బీజేపీ అభ్యర్థి చందుపట్ల కీర్తిరెడ్డి



ప్రచారం చేస్తున్న కీర్తిరెడ్డి

రేగొండ (కొత్తపల్లిగోరి) : అసెంబ్లీ ఎన్నికల్లో కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దించాలని భూపాలపల్లి నియోజకవర్గ అభ్యర్థి చందుపట్ల కీర్తిరెడ్డి అన్నారు. బుధవారం కొడవటంచ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలో పాల్గొని, స్వామి వారిని దర్శించుకున్నారు. మండలంలోని గూడెపల్లి, దుంపిల్లపల్లి, భాగిర్తిపేట కొత్తపల్లిగోరి మండలంలోని గాంధీనగర్, నిజాంపల్లి, కొత్తపల్లిగోరి గ్రామాల్లో మండల అధ్యక్షుడు దాసరి తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ అభ్యర్థి కీర్తిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కీర్తిరెడ్డి మాట్లాడుతూ కేంద్రం నిధులతోనే రాష్ట్రంలో ప్రభుత్వ పథకాలు అమలవుతున్నాయన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాపయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి నిషిధర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు ప్రసాద్ రావు, మండల ప్రధాన కార్యదర్శి పెండల రాజు, తిరుపతి, రాంబాబు, రాజు, అనిల్, చంద్రమౌళి పాల్గొన్నారు.

బీజేపీ గెలుపు ఖాయం

ఆత్మకూరు : పరకాల నియోజకవర్గంలో బీజేపీ గెలుపు గెలుపు ఖాయమని మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి అన్నారు. బుధవారం మండల కేంద్రానికి చెందిన 50 మంది ముదిరాజ్‌లు బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి బీజేపీలో చేరారు.

కొమురం భీంకు నివాళి



నివాళులర్పిస్తున్న నాయకులు

మహదేవపూర్ : మండల కేంద్రంలో కొమురం భీం వర్ధంతిని బుధవారం తుడుందెబ్బ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కొమురం భీం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జల్, జంగల్, జమీన్ నినాదంతో పోరాటం సాగించిన మహనీయుడు కొమురం భీం అని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు బర్లప ఎర్రయ్య, కార్యదర్శి సురేందర్, నాయకపోడ్ సేవ సంఘం అధ్యక్షుడు, ఆదివాసి ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు గరుసింగ బాపు, తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు మడే కుమార్ ఇతర సంఘాల నాయకులు పాల్గొన్నారు.